క్లుప్తంగా

నేడు బీఎల్ఓలకు శిక్షణ

కడ్తాల్: ఆమనగల్లు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఉదయం 10గంటలకు, బీఎల్వోలకు, బీఎల్వో సూపర్‌వైజర్లకు భారత ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఆర్డీఓ హాజరుకానున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి బీఎల్వోలు సకాలంలో హాజరవ్వాలని సూచించారు.

కార్యకర్తలను ఆదుకుంటాం

పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి



ఆర్థికసాయం అందజేస్తున్న రాంరెడ్డి

మంచాల: ఏ కార్యకర్త ఆపదలో ఉన్నా వారిని ఆదుకుంటామని పీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో పోలిమోని సత్తయ్య గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాంరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, గణేశ్, సంతోశ్‌గౌడ్,రమేశ్‌గౌడ్, ఐలేశ్, కిషన్, మహేందర్, మధు, రాంసాగర్, ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ కార్యవర్గ సభ్యుడిగా పెంటయ్య

తలకొండపల్లి: గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండల పరిధిలోని పడకల్‌కు చెందిన జిల్లెల పెంటయ్య ఎంపికయ్యారు. నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్, రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంఘం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ.. ఈ పదవితో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

ఎస్ఐకి సన్మానం



ఎస్ఐ బాల్‌రామ్‌నాయక్‌ను సన్మానిస్తున్న మేడిగడ్డ తండావాసులు

కడ్తాల్: ఆమనగల్లు ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బాల్‌రామ్‌నాయక్‌ను గురువారం మండల పరిధిలోని మేడిగడ్డతండా పంచాయతీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌నాయక్, పాండునాయక్, రాములునాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

తలకొండపల్లి: అర్హులైన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజు గురువారం తెలిపారు. జూన్ 18లోగా కొత్తగా పట్టాలు పొందిన రైతులంతా రైతుబీమాకు అర్హులుగా చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులంతా ఆగస్టు 5లోగా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా, నామినీ ఆధార్ జిరాక్స్ ధృవ పత్రాలను ఆయా గ్రామాల్లోని ఏఈఓలకు ఇవ్వాలని ఏఓ సూచించారు.

మండల ఏర్పాటులో వివక్ష

జేఏసీ నాయకుడు రేణురెడ్డి



దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు, రేణురెడ్డి తదితరులు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం ప్రకటించేంతవరకు దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు రేణురెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం 18వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గట్టుఇప్పలపల్లి మండల ఏర్పాటులో వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి మండలం ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు దీక్షలు కొనసాగుతయన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్, డేవిడ్, పవన్ వాల్మీకి, కృష్ణాజీ, ఆగయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, విజయ్, రామకృష్ణ, అంజయ్య, నరహరి, యాదయ్య, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

మోక్షం ఎప్పుడో..?

- ఏడేళ్లుగా విశ్రాంతి భవనంలోనే అధికారుల విధులు
- శంకుస్థాపన చేసినా పూర్తికాని పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నిలిచిపోయిన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు

కడ్తాల్: జిల్లాల, మండలాల పునర్విభజనలో భాగంగా మండలంగా ఏర్పడి.. రంగారెడ్డి జిల్లాలో కలిసిన కడ్తాల్ మండల కేంద్రంలో ఆయా శాఖలకు సంబంధించిన కార్యాలయాల భవనాలు నిర్మాణం పూర్తికాకపోవడంతో అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు మండలంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో వారి ఆశలకు అనుగుణంగా అభివృద్ధి కానరావడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఆమనగల్లు మండలంలోని కొన్ని గ్రామాలు, తలకొండపల్లి మండలంలోని మరికొన్ని గ్రామాలను కలిపి 2016 విజయదశమి రోజున పాలన విజయవంతగా సాగడం లేదు. ప్రధానంగా భూ సమస్యలు, రైతుల రెవెన్యూ కార్యకలపాలకు సంబంధించిన తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి 2021లో శంకుస్థాపన చేశారు. పనులు నేటికీ పూర్తికాకపోడంతో ఏడేళ్లుగా విశ్రాంతి భవనంలో కొనసాగుతోంది. సరిపడా గదులు లేక అధికారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వివిధ పనులకోసం వచ్చే వారు సైతం వ్యయప్రసాలొడ్డుతున్నారు.

ఏడాదిన్నరయినా..

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం లేక కలుగుతున్న ఇబ్బందులను గుర్తించిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు సమస్యను వివరించారు. దీంతో ఆయన భవన నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారు. 2021 డిసెంబర్‌లో రాష్ట్ర మంత్రి సబితారెడ్డి, ఎంపీ రాములు, జెడ్పీ చైర్మన్ అనితారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సరిపడా నిధులు లేకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశాడు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇరుకు గదులుగా కార్యాలయ ప్రాంతమంతా రద్దీగా ఉంటోంది. కార్యాలయంలో కనీస సౌకర్యాలు లేక ఇక్కడికి వచ్చే రైతులు, విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. అధికారులు సైతం ఇబ్బందుల మధ్యే విధులు నిర్వహిస్తున్నారు. త్వరగా భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులలోకి తీసుకురావాలి.

– బాల్‌రాజ్, కిసాన్‌సెల్ నాయకులు, మక్తమాధారం

త్వరలోనే పూర్తిచేస్తాం



తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ పనులు రెండు మూడు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇటీవలే ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కృషితో అసంపూర్తి నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసింది. మిగిలి ఉన్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే పనులు ప్రారంభించి కార్యాలయాన్ని అతి త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం.

– దశరథ్‌నాయక్, జెడ్పీటీసీ సభ్యుడు, కడ్తాల్

నూతన కమిషనర్ల బాధ్యతల స్వీకరణ

- ఇబ్రహీంపట్నం కమిషనర్‌గా రవీంద్రసాగర్
- తుర్కయంజాల్ కమిషనర్‌గా శ్రీకాంత్
- పెద్దఅంబర్‌పేట కమిషనర్‌గా రవీందర్‌రెడ్డి



రవీంద్రసాగర్



శ్రీకాంత్



రవీందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపల్ నూతన కమిషనర్‌గా రవీంద్రసాగర్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన యూసుఫ్ జీహెచ్‌ఎంసీ కార్యాన్‌కు బదిలీ అవ్వడంతో ఆయన స్థానంలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రవీంద్రసాగర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా బాధ్యతలు చేపట్టిన రవీంద్రసాగర్‌ను చైర్ పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు సన్మానించారు.

తుర్కయంజాల్: మున్సిపల్ నూతన కమిషనర్‌గా సీహెచ్.శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప రి పాలన సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషన ర్ సాబేర్ అలీ బదిలీపై ఘట్‌కేసర్‌కు వెళ్లగా, కొత్తగూడెం జిల్లా పాల్వంచ కమిషనర్‌గా పనిచేసిన శ్రీకాంత్ తుర్కయంజాల్‌కు వచ్చారు.

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కమీషనర్‌గా ఎస్.రవీందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన సత్యనారాయణరెడ్డి ఖమ్మంకు బదిలీ కావడంతో నందికొండ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి ఇక్కడికి బదిలీ చేసిన విషయం విదితమే.

లారీ డ్రైవర్లు, క్లీనర్లకు ఇన్సూరెన్స్



లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నిరంజన్‌రెడ్డి

- పీసీసీ సభ్యుడు మర్రి నిరంజన్‌రెడ్డి
- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 'లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్' సభ్యులు

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టీపీసీసీ సభ్యుడు మర్రి నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని కోహెడ గ్రామానికి చెందిన లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు సుమారు వంద మంది మర్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బొంగ్లూర్‌లోని కళ్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యాక్రమంలో వారికి నిరంజన్‌రెడ్డి పార్టీ కం డువాలు కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడతనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా వ్యవస్థపై టాక్సీలు, టోల్‌ట్యాక్సీలు, డీజిల్ రేట్లు పెంచుతూ లారీ యజమానులపై అధిక భారం మోపుతున్నయన్నారు.లారీ డ్రైవర్లు కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ వ్యాప్తంగా డ్రైవర్లు పడుతున్న బాధలను రాహుల్ గాంధీ ట్రక్కులో ప్రయాణించి కష్టాలను తెలుసుకున్నారని గుర్తు చేశారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లకు తన సొంత డబ్బుతో ఇన్సూరెన్స్ చేయిస్తానని హామీ ఇచ్చారు. కోహెడ లారీ సంక్షేమ సంఘానికి తన సొంత డబ్బులతో షెడ్డు నిర్మిస్తానన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు శంకర్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, జంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, కమలాకర్‌రెడ్డి, సతీశఖ, తిరుమల్‌రెడ్డి, ధన్‌రాజ్, సురేశ్, పార్టీలో చేరిన వారిలో మహేశ్, వెంకటేష్, యాదిరెడ్డి, రమేశ్, జంగయ్య, యాదగిరి, బీరప్ప తదితరులున్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం/అబ్దుల్లాపూర్‌మెట్: గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సమ్మె చేస్తున్న నియోజకవర్గ జీపీ ఉద్యోగులు గురువారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే పంచాయతీ కార్మికులే కారణమన్నారు. సమ్మె చేయడంతో గ్రామాలల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని పరిశుభ్రత లోపించిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని జీపీ కార్మిక సంఘ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ పాండు, సీఐటీయూ నాయకులు బుగ్గ రాములు, కృష్ణ, చందునాయక్, దేవదాసు, యాదయ్య, సత్తిరెడ్డి, భాస్కర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కడ్తాల్: మాడ్గుల మండల పరిధిలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నాగిళ్ల మధూకర్ అనారోగ్యంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న శెట్టిపల్లి సర్పంచ్ స త్యం గురువారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని ప రామర్శించారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేల సాయం అందించారు.

'సర్వ్' సేవలు వినియోగించుకోండి

సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కడ్తాల్: సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ(సీబీఆర్ ప్రాజెక్ట్) అందజేస్తున్న సేవలను పేదలు, దివ్యాంగులు వినియోగించుకోవాలని సంస్థ డైరెక్టర్ డి.అనిల్‌కుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని చరికొండలో సీబీఆర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ భారతమ్మతో కలిసి అనిల్‌కుమార్ ప్రారంభించారు. వైద్య సిబ్బంది 216మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పాషా, సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ అధ్యక్షురాలు మీనాక్షి, సంస్థ సభ్యులు ఎ.సార, ఎ.శ్రీనివాస్, క్యాంప్ మేనేజర్ దామోదర్‌రావు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు వారోత్సవాలు



సభ్యత్వ వారోత్సవాల్లో పాల్గొన్న పీఆర్టీయూ నేతలు

ఇబ్రహీంపట్నం: పీఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సభ్యత నమోదు వారోత్సవాల కార్యక్రమాన్ని గురువారం ఇబ్రహీంపట్నంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తమ సంఘం నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బిల్లులు, సీపీఎస్ రద్దు, పదోన్నతులపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు పీఆర్టీయూ సంఘ సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం ఇంద్రసేనారెడ్డి ఉపాధ్యాయుల శ్రేయస్సు కొరకై ఏర్పాటు చేసిన సంక్షేమ సభ్యత్వ రుసుము చెల్లించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్, రాజు, రాములు, చంద్రశేఖర్, మల్లేశ్, శ్రీకాంత్, జావిద్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి

అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు ఐలయ్య



వినతిపత్రం అందజేస్తున్న యాదవ మహాసభ నాయకులు

మంచాల: రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని అఖిల భారత యాదవ మహాసభ(ఏబీవైఎంఎస్) మండల అధ్యక్షుడు గజ్జి ఐలయ్య, ప్రధాన కార్యదర్శి వట్టి యాదయ్య డిమాండ్ చేశారు. గురువారం యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్ జంగయ్యగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. నిరుపేద యాదవులు అప్పులు చేసి డీడీలు కడితే మొదటి విడత మాత్రమే పంపిణీ చేసి నేటికీ రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జెనిగె వెంకటేశ్ యాదవ్, ఐలేశ్ యాదవ్, కసరమోని రాజేశ్, శ్రీశైలం, నర్సింహ, మహేందర్, ప్రశాంత్, యాదయ్య, మల్లయ్య, విష్ణు, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పాయిగూడ గ్రామ కమిటీ నియామకం

మండల పరిధిలోని తిప్పాయిగూడలో ఏబీవైఎంఎస్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులుగా కొమురయ్య, అడివయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుల శివకుమార్, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, మల్లేశ్, రాజేశ్, ఉపాధ్యక్షులుగా మహేశ్, వెంకటేశ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శులు సీత మల్లేశ్, శివకుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు

బీజేపీ జిల్లా కార్యదర్శి రాములు



మంచాల: పీఎస్‌లో బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: బాటాసింగారంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల క్షేత్రస్థాయి పరిశీలనకు గురువారం కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఆదిబట్ల పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యద ర్శి రాములు మాట్లాడుతూ.. రాచరిక పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడుతారన్నారు. తుర్కయంజాల్, రావిర్యాల్, ఆదిబట్ల మున్సిపాలిటీ నాయకులు ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు, అశోక్‌గౌడ్ తదితరులున్నారు.

బీజేపీ అంటే బీఆర్ఎస్ వణుకు

యాచారం: సీఎం కేసీఆర్‌కు బీజేపీ అంటేనే వనుకు పుడుతోందని దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా అన్నారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి బాటాసింగారంలో నిలిచిపోయిన డబుల్‌బెడ్రూం ఇళ్ల పరిశీలనకు వస్తున్న సందర్భంగా బీజేపీ నేతలను పోలీసులు గురువారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యాచారం పీఎస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడం కోసం సాధ్యంకాని హామీలనిస్తూ మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ఉపాధ్యక్షుడు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, నందివనపర్తి మాజీ సర్పంచ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారు..

మంచాల: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేపీ జిల్లా నాయకులు దన్నె భాషయ్య, పాండాల జంగయ్య గౌడ్ అన్నారు. గురువారం బాట సింగారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా పోలిసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సాయంత్రం సొంతపూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. అవినీతిని ప్రశ్నిస్తే గొంతులను నొక్కేయడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో తిప్పాయిగూడ సర్పంచ్ పాండు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాజు, రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు హన్మంత్, రమేశ్ తదితరులున్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

తలకొండపల్లి: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ అన్నారు. గురువారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బీజేపీ నేతలను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు వంత పాడుతున్న పోలీసులు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి పాండు, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్, బీజేపీ జిల్లా కార్యదర్శి పాండు ప్రసాద్ తదితరులున్నారు.

అక్రమ అరెస్టులు దారుణం

కడ్తాల్: బాట సింగారంలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు మాడ్గుల మండల కేంద్రం నుంచి బీజేపీ నాయకులు వెళ్తున్నారనే ముందస్తు సమాచారంతో మాడ్గుల్ పోలీసులు గురువారం బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం హామీ విషయంలో పేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిలో బీజేపీ జిల్లా కార్యదర్శి దండు శ్రీను, పార్లమెంట్ కో కన్వీనర్ కమలేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దయ్యయాదవ్, నాయకులు నవీన్, జగన్, జంగయ్యయాదవ్, మెట్టు శ్రీనివాస్, వెంకటేశ్, వెంకటయ్య, శ్రీశైలం, మధు, శ్రీను, పాండు తదితరులున్నారు.



యాచారం: మాట్లాడుతున్న కొప్పు బాషా



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల పీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



కడ్తాల్: మాడ్గుల పీఎస్‌లో బీజేపీ నాయకులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి సూచించారు. పలు కాలనీలలో రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో గురువారం సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయా కాలనీలలో పర్యటించారు. ఆయా కాలనీలలో రోడ్లపై నిలిచి ఉన్న నీటిని డ్రైనేజీల ద్వారా వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొలాల వద్ద రైతులు, వ్యవసాయ మోటార్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని సూచించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్

షాద్‌నగర్‌రూరల్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్, ఎస్సీ సెల్ కమిటీలను ఎన్నుకున్నారు. బీసీ సెల్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్, ఉపాధ్యక్షుడిగా సూర్య, శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యదర్శిగా రాఘవేందర్, కోశాధికారిగా భూపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్, ఉపాధ్యక్షుడిగా బాలచందర్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.